Presented by
Nandikota Brahmaji Rao
Srimathi Sitarama




[illegible] గారు ఆ రోజున [illegible]. డిజపాయింటు మెంటు! గ్రేట్ డిజపాయింటుమెంటు! ఆయన 54 సంవత్సరాల 9 నెలల 13 రోజుల జీవితంలో ఎన్నడూ ఇంతగా డిజపాయింటు [illegible] పార్టీ చైర్మన్‌గిరి పోటీ చేసి 'పార్టీ ఐక్యతకోసరం' విరమించు కొన్నపుడు కూడా ఆయనఇంతగా డిజ పాయింటు కాలేదు.

అయితే పోటీనుంచి విరమించుకోవ టంలో పెద్దగా డిజపాయింటు కావలసింది ఏమీలేదనుకోండి. కాకపోతే గిట్టనివాళ్లు

ఆయనేదో డబ్బుతీసుకొని పోటీనుంచి విరమించుకొన్నాడని అంటారు. కాని ఆయనగారి ఆలోచన ఈ పిచ్చిప్రజానాయిలకేం తెలుసు? ఆయన మనస్సుకేఆయన గట్టిగా చెప్పుకోని ఆలోచన ఇది.

ఒకసారి పదవిలోకి వచ్చినవారిని పడగొట్టేదాకా నిద్రపోని జాతిఒకటుంటుంది వాళ్ళనోటికిఅందకుండా ఏదోఇలానాలుగు డబ్బులు పరంధామయ్యగారు చేసుకోగలిగాడూ అంటే, దానికికారణం ఆయనగారి బ్రహ్మాండమైన ఆలోచనే. ఆయన దగ్గర ఎంతడబ్బున్నదో కూడా ఈ'జాతి' వాళ్ళకు తెలియదు.

అయినా తనదగ్గర ఉన్నది మాత్ర మెంత? మహాఅయితే ఓ పదిలక్షలు. ముగ్గురు చైర్మనులకు తలలో నాలుకగా ఉండితాను సంపాదించినది, ఆప్టరాలు, పదిలక్షలు!

అబ్బే, లాభంలేదు. ఈ లోకంలోకష్ట పడి పనిచేస్తే ఎప్పటికి పైకివచ్చేను?

అలా ఆలోచించే పరంధామయ్యగారు ఓ పెద్దఎత్తుగడ వన్నారు. కోటీశ్వరుల బిడ్డ ఆయనగారి అల్లుడు. పైలావచ్చీ సులో ఉన్నాడు. కాస్తలెక్కా, డొక్కా, తనకప్పచెపితే ఒకవెలుగు వెలగవచ్చు. అతనిఆస్తి కాజేద్దామనికాదు. తనకు మాత్రమేవరున్నారు, ఒక్కకూతురుతప్ప తనకు స్వంతఖర్చుతో సిగిరెట్టుకాల్చే అలవాటుకూడలేదు. కాకపోతే అంతడబ్బు, దానిపై అధికారం. అంతే ఆయనగారి కోరిక.

అందుకే అమ్మాయినిడసిగొల్పి అల్లుడిని పట్టాడు. కాని డిజప్పాయింటుమెంటు! గ్రేటుడిస్సపాయింటుమెంటు! ఇప్పుడు ఆ అల్లుడు తనఆస్తినంతా ఎవరో డాక్టరు పిల్లచేతిలో పెట్టాడుట! అందుకే ఆయనగారు వ్యగ్రీడుగా ఉన్నారు.

అయినా ఆపిల్లకుమాత్రం సిగ్గుఉండ వద్దూ? అమాయకుడైన తనఅల్లుడిని బుట్టలోవేసుకొని బాబూఅంటూ ఇంట్లోనే బిచాణా పెట్టిందిట.

అమ్మాయికి మాత్రం కాస్త తెలివి, జ్ఞానం ఉండేగా? కొత్తల్లోనే కాస్త తన లాటివాడి సలహాతీసుకొని ఆపిల్లనుబయటకు పంపేయనక్కర్లేదా? పైగా యం.ఏ చదివింది దండుగ. ఎవరో పరాయిపిల్ల ఇంట్లోచేరి మొగుడిని బుట్టలో వేసుకుంటుంటే కనీసంతనకు కబురుకూడ చెయ్య లేదు. తానువ్రాసినజాబులు వ్రాసినాజవాబు కూడా వ్రాయదాయె? ఇంత పిచ్చిపిల్లఈ దుర్మార్గపు ప్రపంచంలో ఎలా బ్రతుకుతుందో ఏమో?

ఇక తానేపోయి సంగతి సందర్భాలు తెలుసుకురావాలి.

అసలీ పరంధామయ్యగారు ఎవరో, ఈ డాక్టరు పిల్ల కథ ఏమిటో చెప్పకుండా మిమ్మల్ని బోరుకొడుతున్నానిపిస్తే వుంది. వస్తున్నాను.

పరంధామయ్యగారంటే 'వినాయక' పరంధామయ్యగారు. చాల పెద్ద మనిషి వాహినీవారి సినిమాబ్రాంచు. గొప్ప ప్రజాసేవాతత్పరుడు. ఆ నగరంలో ఎవ్వరికి ఏపని కావలసివచ్చినా వారిని పట్టుకోవలసిందే.

వారిని పట్టుకోవటం కూడ ఏమంత కష్టం కాదు. అన్నీ ఫిక్సెడురేట్లు. అడుగనక్కు. కాలేజీలో సీటా?....రు. లు. రోడ్డు కంట్రాక్టా? మట్టిపోసి చదునుచేయిస్తే ఫిఫ్టీపర్సెంటు. ఏమీ పోయించకుండానే, ప్రాజెక్టు చదునుచేసి బిల్లు పాస్సు చేయిస్తే సెవెంటీ పర్సెంటు. పెత్తన్ను వస్తుంటారు. ఆ 'జాతి' వాళ్ళ నోట్లో నలిపోతుంటారు. పరంధామయ్య గారు పెత్తను అయినవారికే సలహాదారు. ఆయన జీవితం మూడు పూవులూ, ఆరు కాయలుగా వెలిగిపోతున్నది.

## చెప్పుల కోసం

నాగులు: ఎప్పుడూ రాని వాడివి ఈ వేళ గుడికి వచ్చావేమిటి?

జోగులు: మా అబ్బాయి ఒక చెప్పుల జత కావాలన్నాడోయ్ అందుకనీ...'

—కోట నారాయణరావు.

పరంధామయ్యగారికి ఒక్కరే సంతానం. కూతురు, లక్ష్మి. అందాల బొమ్మ, పరువాలరెమ్మ. 'శుక్లపక్ష చంద్రుడిలా' అనే అమ్మలక్కలగాలంనాటి పోలిక ఇంకు నచ్చక పోయినట్లయితే-బజారులో వస్తువుల ధరల్లా, దిన దినప్రవర్ధమానంగా పెరిగిన చిన్నది. ఆరోజుల్లో పెట్టినప్పుడు జేబులో డబ్బుపెట్టుకొని వెళ్ళి సంచీల్లో వస్తువులు తెచ్చుకొనేవారు. ఇప్పుడేమో సంచీలో నోట్లు పోసుకుపోయి, వస్తువులు జేబుల్లోపెట్టుకొస్తున్నారు.

తలసరి ఆదాయం పెరగటమే దీనికి కారణమనుకోండి.

అలా పెరిగి, పెరిగి ఆ చిన్నది పద్దెనిమిది సంవత్సరాల బాలకుమారియై, బెనారసులో యం.ఏ. చదువుతున్న రోజుల్లోనే, పరంధామయ్యగారి కో బ్రైటు ఐడియా వచ్చింది.

అప్పుడోసారి ఆయన అమ్మాయిని చూసొద్దామని అట్లాగే ఆ విశ్వేశ్వరుడి నెత్తినో పెండెము పెట్టి పోసాదాయని, కాశీ వెళ్ళారు. పంచ తనమేతంగా. వచ్చినవాడిని వరాలూ వచ్చానుగదా యని వరాన్వేషణ ప్రారంభించారు. యూనివర్సిటీలో. ఆ సంవత్సరంలోనే ఆయన ప్రసాదుని గూడా చూశారు కొలంబస్ చూచిన భూమిలా.

ప్రసాదు కోటీశ్వరుల బిడ్డడు. అక్కడే యం.ఏ. చదువుతున్నాడు. అమ్మాయి క్లాసుమేటు. అందగాడు. ఆటే హాకిరీ వేషాలు కూడ ఏమీ వున్నట్లు లేదు. సరదాగా, చలాకీగా వున్నాడు.

కాని అంతటి సంబంధం తాను తూగ గలదా?

అందుకే అమ్మాయికి సలహాయిచ్చారు. కాస్త అతగాడిని ప్రేమించమన్నారు, అని. ప్రేమ వివాహాలు వున్నాయి, రాసుకలు గొలుసు ఉన్నట్లు రాసు ఏ హిందీ సినిమా లోను చూశాము.

ఈ సినిమాలను మమ్మల్ని తిప్పేసారు

గాని అవీ విజ్ఞానదాయకంగానే ఉంటయి. ఇప్పుడు తనకొచ్చిన ఐడియాకి మున్సిపాల్టీ పాసుమీద తాను చూసిన హిందీ సినిమాలే కదా కారణం?

కాని అమ్మాయి మొండికేసింది. ససేమిరా ప్రసాదును వరించను పొమ్మంది.

ఏమిటో ఈ కాలపు పిల్లలు. మంచీ. చెడూ తెలియవు కదా!

అదేమంటే అల్లరి చేస్తాట. పైలా పచ్చీసులావున్న కుర్రవాళ్లు అల్లరి చేయరూ? అల్లరి ఆరోగ్య లక్షణం.

ఆడపిల్లల వెంటబడి గోలచేస్తాట. పిల్లల వెంటబడి కాకపోతే అమ్మమ్మల వెంటబడి గోలచేస్తారా? ఎవరైనా?

అసలందుకనేగదా తానీ సలహా చెప్పింది. ఎలాగు తన వెంటపడుతున్నాడని చెబుతూనే వుండె. పోనీ కాస్త బెట్టు చేసినట్టు చేసి తరువాతనే మనసిస్తే పోలా?

ఎన్నోవిధాల చెప్పాడు, పరంధామయ్యగారు. కాని కూతురు ససేమిరా మొండికేసింది.

అప్పటికదో డిజపాయింటుమెంటు. అప్పటికి తాను బ్రతికిన 51 సంవత్సరాల ఏడునెలల 14 రోజుల్లో తానెరుగని డిజపాయింటుమెంటు.

ఆల్ ఈజ్ వెల్ దట్ ఎండ్సువెల్. మంచిగాముగిసేదేదైనామంచిదే: ఆయన గారు కాశీనుంచి తిరిగొచ్చిన నెలలోపలే అమ్మాయి దగ్గరనుంచి ఉత్తరంవచ్చింది

తాను అన్నీ బాగా ఆలోచించుకొందిట పితృవాక్యాన్ని దాటడం తనకంత సమంజసంగా తోచలేదట.

సింగినాదమేమీ కాదూ? తన లల్లీ సంగతి తనకు తెలియదూ? దొంగ.అతనినేదో అమాంతం ప్రేమించేసివుంటుంది. "ఆడ శ్రీరామచంద్రునిలా" కబుర్లు చెబుతున్నది.

తండ్రి మాటప్రకారము అతని వరిస్తున్నదిట. వివాహ ప్రయత్నాలు చేస్తే తండ్రిమాట జవదాటనని వ్రాసింది.

అమ్మా! అసాధ్యురాలే: దీన్నొకసారి మున్సిపాల్టీ చైర్మను చేయాల్సిందే?

• • •

అయితే అంత మొండికేసిన లల్లీ ప్రసాదుని ఎలా ప్రేమించిందనేగా మీ ప్రశ్న. అంతకుముందు అసలు లల్లీకి ప్రసాదంటే ఎందుకు నచ్చదో చెప్పాలి.

ప్రసాదు చాల తెలివైన కుర్రవాడు అందగాడు. సపుల్‌గాఎలిగెంటుగాడ్రెస్సు చేసుకుంటాడు. కాని అతని బలగం గొప్పది. వాళ్ళతోచేరి అతను చేసే అల్లరికి అంతుండదు. చేష్టల్లో అతను చాల రగ్గెడుగా ఉంటాడు. అందుకనిఅమ్మాయిలందరికీ అతనంటే బెరుకే, అందర్నీ ఏవో పేర్లుపెట్టి గోల చేస్తుంటాడు.

అయితే అతను చేసే అల్లరి కూడ అందంగానే ఉంటుందని అంటుంది సుమన. ఆమె నడుస్తూంటే దూదిపేళ్లు దొర్లించినట్టుఉంటుంది. అందుకేప్రసాదు ఆమెకు దూదిబేలని పేరుపెట్టాడు. కాని ఆమెకు తెలుగొచ్చిచావదు. అతను బేబా అని పిలుస్తుంటే ఆమెకేదో "అల్బేలా"

అనిపిలిచినట్లు మురిసిపోతుంది.

అట్లాంటివాడినే నాన్న ప్రేమించ మంటాడు. ఎలా ప్రేమించటం? ఈనాన్న కేమీ తెలియదు; డబ్బు సంపాదించటం తప్ప.

అయితే తానుచూడని ప్రసాదు ఈ అల్లరిపిల్ల వానిలో ఉన్నాడని తర్వాత కాని లలితకు తెలియలేదు.

* * *

ఆనమాంతారనలా కలియజేసినవ్యక్తి సునీత. సునీత మెడికలుస్టూడెంటు ఆమె గొప్ప సంస్కారి. కవ్వించి, నవ్వించట మొక కళగా ఆరాధించేవ్యక్తి. ఆమె నిల చినచోట వెన్నెలలు కురుస్తాయి. ఆనం దాలు పండుతై. లలితలో వెల్లివిరిసే చైతన్యస్రవంతి, ఆమెనుండి వెలికురికే అందాల జ్యోత్స్నలు సునీతను ఆకట్టు కున్నాయి. అందుకే ఆమె లలితతో ప్రాణ స్నేహం చేసింది.

వరంధామయ్యగారు తెచ్చిన ప్రపో జుల నంగతి లలిత సునీతతో చెప్పింది. అదివిన్న సునీతవదనం చంద్రదర్శనం నాటి కలువలా వికసించింది.

"ఓ డియర్ లలీ! హౌ ఫార్చునేటు! కంగ్రాట్సులలలీ! హార్టీకంగ్రాట్యులేషన్సు"

"పూర్తిగా వినకుండా ఏమిటా హడా వుడి? నేనునాన్నతో స్పష్టంగా చెప్పాను, అతన్ని చేసుకోనని"

"అదేమిటి లలితా?"

సునీతలో కనిపించిన నైరాశ్యం లలి తను ఆశ్చర్యపరిచింది.

---

## స్టాప్

పోలీసు : STOP బోర్డు చూపిస్తున్నా ఆగవే మయ్యా!

సైకిల్ వాడు : నాకు ఇంగ్లీషు చదవటం రాదు సార్!

—నారాయణరావు.

---

"కాకపోతే అతన్నెవరు చేసుకుం టారు? అతనిసంగతి నీకేంతెలుసు?"

"నీకేంతెలుసు అతనిసంగతి?" సునీత రెట్టించింది.

నాకేతెలియదా? అతనుమా క్లాసు మేటు అతను నా జీవితం. బహిఃప్రాణిగా నేను పెంచుకుంటున్న నా తమ్ముడు.

సునీత చెబుతున్నదేమిటో లలితకు అర్థంకాలేదు.

ఏమిటిసునీతా, నీవు అంటున్నది.

అవును లలీ, నీకుతెలియదు. ప్రసాదు అనుభవాలలోజీవించేవ్యక్తి. అతనిఅల్లరి అతనిజీవితంలో భాగంకాదు. గులాబీకి ఉండేముల్లు అది.

"నీకెలా తెలుసు?"

అది నాజీవితానికి సంబంధించిన రహ స్యం. నామీదనీకేమాత్రం గౌరవమున్నా నన్నింకేమీ అడుగకు.

ప్రసాదు విషయంలో నీ అభిప్రాయం

మార్చుకొనే ప్రయత్నించు. ప్రయత్నిస్తానని మాటయివ్వవా లల్లీ.

అలాగే సునీతా, అలాగే ప్రయత్నిస్తాను.

* * *

కాశీలోని ప్రసిద్ధ దేవాలయాల్లో శ్రీ గాయత్రీ మందిరమొకటి. చలువరాతితో చెక్కిన ఆ తల్లిమూర్తి ప్రశాంతతను వెలయిస్తూ ఉంటుంది. నగరపు గోలల మధ్య వెలసిన శాంతినిలయమది.

లలితకు ఆతల్లిముఖంలో వెల్లివిరిసే కాంతులు ఎంతేని ఆహ్లాదాన్ని కలిగిస్తయి. ఆ తల్లిచల్లటి కళ్ళనుండి వెలువడే రుచిరోస్సులు ఆమె హృదయాన్ని నిమిరి జోలపాడుతై. అందుకే అవకాశం దొరికినప్పుడల్లా ఆమె ఆతల్లి నీడన విశ్రాంతి తీసుకుంటూ ఉంటుంది.

శ్రీ గాయత్రీ ఆలయప్రాంగణంలో అడుగుపెట్టిన లలితకు ఆరోజున, ప్రాంగణంలో ఒకమూలగా కూర్చొని ఈప్రపంచాన్నే మరచిపోయి వాదులాడుకుంటున్న సునీతా ప్రసాదులు తారసిల్లారు. చాటున దాగి వారి సంభాషణవిన్న లలితఅద్భుత, ఆనంద సంభ్రమాలలో మునిగిపోయింది.

"అయితేబాబూ, ఒకనాటికిఈచెడంతా మంచిగా మారుతుందంటావా?"

"అనలేను. అలాకావాలని ఆశిస్తాను కాని నాఆశ ఫలించదు."

"ఏం?"

"దుర్మార్గాన్ని ఈ పుడమినుంచితొలగించాలని భగవానుడు అనేక అవతారాలు ధరించాడు. భగవంతుడికే అదిచేతకాలేదు అందుకే ఈ కల్క్యవతారంతో పుడమినంతా ముంచివేసాడట. ఆయనేకాడిపారవేసినప్పుడు ఇకదీనిని బాగుచేయటంఎవరివల్లనవుతుంది? అదీగాక, బాగాఆలోచిస్తే అసలీచెడును తొలగించవలసినఅవసరమే లేదనుకుంటాను. మంచికి కాంట్రాస్టుగా చెడుఎప్పుడూ ఉండవలసిందే."

అయితే నువ్విట్లాజటిలమైన సమస్యలను గురించి ఆలోచిస్తూనే ఉన్నావన్నమాట.

అహ... ఆలోచనంటే..ఏదో ఇలాంటి సంభాషణలలో.

"ఇకనాదగ్గర దాచకు. నీకెన్నిసార్లు చెప్పాను. ఇలాంటి ఆలోచనలలోనీబుర్ర పాడుచేసుకోవద్దని?"

లేదక్కా, ఇంకెప్పుడూ ఆలోచించను

అయితేబాబూ, ఇంతఉన్నతంగాఆలోచించగలిగిన నీవు ఆడపిల్లల వెంటబడి గోలచేయటమేమిటి చెప్పు.

ఖంగుతిన్నాడు ప్రసాదు.

అదా? నువ్వేచెప్పావు కదా? ఆలోచనలతో బుర్ర పాడుచేసుకోవద్దని.అందుకే అలా సరదాగా ఉంటుంటాను, తప్పా అక్కా.

కాదా? నీ సంగతే నీవు ఆలోచించుకున్నావు. కానినీవల్ల బాధపడే ఆపిల్లల సంగతేమైనా ఆలోచించావా?

బాధా? వాళ్ళుబాధ పడతారా?

పడరా?

పో, అక్కా. యూనివర్శిటీలో చదివే వాళ్ళు ఇంతమాత్రానికే బెదిరిపోతారేమిటి కాకపోయినా నాదేశపుత్రీ అబలకాదక్కా. ఉమా, పార్వతీ, గౌరీ అనేక అర్చించు




తునే సర్వమంగళ. భ్రష్టమైపోతున్న నా జాతిని ఉద్ధరించటానికి ఏదో ఒకనాటికి అవతారాలు ధరించివచ్చే ఆదిశక్తి. అట్టి ఈ దేశపుస్త్రీ ఇంతమాత్రానికే బెదిరి పోయే బేలకాదక్కా.

ప్రసాదు అమాయకత్వానికి నవ్వాలో విచారించాలో తోచలేదు సునీతకు.

ఏమిటిబాబూ, నువ్వీమాటలు సిన్సియరుగా నమ్మే చెబుతున్నావా?

నేనునమ్మని మాటలని నా అక్కతో చెబుతానా?

లలితహృదయం ఉప్పొంగిపోయింది. స్త్రీజాతిపై ఇంతటి గౌరమున్నదా, ఈ అల్లరిబాలకునికి! ఇతనిని పతిగా పొందగలిగిన స్త్రీ ఎంతటి అదృష్టవంతురాలు!

పిచ్చి బాబూ! ఇదానీఆలోచన. ఎంత పొరబడావు? స్త్రీ బజారులలో మిమ్ముల నెదిరితే అది సాహసమనుకున్నావా? స్త్రీ సాహసము నెరపేచోటు నడిబజారుకాదు బాబూ! అదిముందు నీకేతెలుస్తుంది.

అయితే నా ప్రవర్తన వాళ్ళను బాధిస్తున్నదంటావా?

ఇంకావేరే అనాలా?

మరి మీ లల్లీ అలాడిఫై చేస్తుందేల?

ఏయ్ అప్పుడేలల్లీ అంటున్నావు.

అదేలే, లలితాదేవి. ఆవిడలా ఆడపులిలా గర్జిస్తుందేం?

గర్జించక, పిల్లిలా పారిపోతుందా?

మరిబాధ పడుతుందంటావేమిటి?

బాధపడితే మాత్రం గర్జించదా? దెబ్బ తిన్న బెబ్బులి ఘూర్ణిల్లదా?"

"అయితే ఆమె నీతో ఏమన్నా

అంటుందా, అక్కా?"

"అక్కడిమాటలిక్కడ, యిక్కడి మాటలక్కడ చెప్పటానికి నేనేమన్నా హంసరాయభారము నడుపుతున్నానా?"

పో అక్కా, ఊరికే ఉడికిస్తావు. ఏమంటుందేమిటి?"

ఏమంటుందా? నువ్వు ఉత్తచెవలాయి వంటుంది. మొన్న వాళ్ళ నాన్న వచ్చి నీ సంగతి చెబితే, నేనాపోకిరీనిచేసుకోను పొమ్మన్నది.

నిజమా, అక్కా, నా ప్రవర్తనఅంత అసహ్యంగా ఉంటుందా? నీవైనాఎన్నడూ అనలేదేమక్కా?

అనటానికి నీవేమైనా పసివాడివా?

రసగుల్లా తింటే మందము చేస్తుందని బొమ్మలు గీస్తే చదువు పాడవుతుందని గోలపెట్టేది నేను పసివాడినని కాదా?

అది వేరు. ఇది నీ జీవితం.

అక్కా, నీవైనా చెప్పలేదా, మా తమ్ముడు మంచివాడేనని?

నాకిదే పని. నువ్వే చెప్పుకో.

నేనా? నాకావిడను చూస్తే మాట రాదుగా?

అదేమో, నాకు తెలియదు. రేపు పరిచయం చేస్తాను. నువ్వే సంధి ప్రయత్నాలు చేసుకో.

• • •

లలిత మనస్సుతేలియాడింది.

తానెంతటిధన్యజీవి. మహనీయవ్యక్తిత్వాలు గల ఈ అక్కాతమ్ముళ్ళ అనురాగానికి తానెలా పాత్రురాలు కాగలిగింది. ఇదంతా సునీత చలువే. ఆమే తన తమ్ముని తనయందు ప్రేమ మాసమగ్నుని చేసివుంటుంది. చేతికందిన ఫలాన్ని అమాయకంగా తాను చేజార్చుకొనబోతే, దానిని తన కొరకై నిలిపివుంచిన అనురాగమయి. ఏమిచ్చి తాను ఋణం తీర్చుకోగలదు!

వదినా!

లలిత పిలిచిన పిలుపుకు సునీత హృదయం ఆనందనాట్యం చేసింది.

లలితా!

అవును వదినా, ఇక నిన్ను అలాగే పిల్చుకుంటాను. నీవు నాయందు నెరపిన అభిమానానికి అలాగే నిన్ను జీవితాంతం గౌరవించుకుంటాను. ఇంతటి సంస్కారజీవా నీ అల్లరి తమ్ముడు. ఆ పోకిరీవానికి స్త్రీజాతిపై అంతటి అభినివేశమున్నదా? నిన్నగాయత్రీ మందిరంలో మీ సంభాషణ విన్న నా హృదయం ఆనందపులోకాల అంచులకు విహంగమై ఎగిరిపోయింది. కాని, వదినా, నేను అతని ఎక్సుపెక్టేషన్సుకి తూగగలనా? అతనికి పత్నినయ్యే అర్హత నాలో ఉన్నదా?"

ఎంతమాట లలితా? నీ సౌందర్యం, ఆరోగ్యవంతమైన నీ భావనాప్రపంచం, కనురెప్పలతో ఈ విశ్వాన్ని శాసించగల నీ మూర్తి-నీవు తప్పక ప్రసాదుకు తగిన యిల్లాలివి కాగలవు. సాయంత్రం సారనాధుకి వెళ్దాం. మీరిరువురు మనసువిప్పి మాట్లాడుకుందురుగాని.

హంసరాయభారము నడుపుతానన్న మాట.

తండ్రి : ప్లీడరీ చదివి నీవు నేర్చుకున్న దేమిట్రా ?

కొడుకు: నిర్దోషుల్ని సాక్ష్యాలతో దోషులుగా చూపించే కిటుకు.

—వై. ప్రసాద్.

నాకేం ఖర్మ, సముఖములో రాయబారాలెందుకు ?

మరి నాతో మాట్లాడటానికి మీతమ్ముడిగారికి భయంగా?

భయంగాక మరేమిటి? ప్రళయభీకర మహోగ్రమూర్తివి. సుప్రసన్న శ్రీలలితవు. నీతో మాట్లాడే ధైర్యం ఎవరికి మాత్రముంటుంది?

ఒక్క మా వదినెగారికి, ఆమెగారి తమ్ముడిగారికి తప్ప.

అలా రాజీపడింది, పరంధామయ్యగారి అమ్మాయి.

• • •

ఈ కథ మొదట్లో పరంధామయ్యగారు నాకి లలితని గోలపెట్టిన వ్యక్తి ఎవరో కాదు సునీతే.

ప్రసాదు తనమాతృదేవి పేరిట ఒక హోట ... పెట్టించాడు. దానికి పర్యాప్తి కారణం సునీత. లల్లి, ప్రసాదం జీవితా లక్ష్యాలైతే ఆమె వర్షం మహాపవిత్రమూర్తే.

లల్లి కృతజ్ఞతామూర్తి. తనమదినేతన కంపించిన మహోపకారము ప్రసాదు అనురాగము. లల్లిఅతని సర్వస్వము. సునీత అతనిదైవం.

అలాంటి సునీతను గురించే పరంధామయ్యగారు కూతురికి వ్రాశాడు. అసలు విషయమేమిటో ఈ నాన్నకు తెలియజెయ్యి తల్లీ అంటూ.

లలితకు చిర్రుత్తుకొచ్చింది. డబ్బు తప్ప మరియొక విలువ తెలియదు ఈ నాన్నకు. డబ్బుయెంతటిఅశాశ్వతమైనదో ఈయనకు తెలియజేయాలి. భౌతిక విలువల కతీతమైన అనురాగసంపద ఎటువంటిదో ఈయనకు తెలియజెప్పాలి.

లలిత తనతండ్రికో గుణపాఠంనేర్పించాలని కృతనిశ్చయురాలైంది.

* * *

'లల్లీముఖాన ఆ గాయమేమిటిటా'

అప్పుడే తలంటుపోసుకొని భువనమోహనమూర్తిమై అలవోకగాసోఫాపై జేరిన లల్లిపక్కనే జేరుతూ, ఆమెఅను రాగాలను కల్పించాడు ప్రసాదు.

పిగులుచూపులు మన్మథుని తూపులై అతని హృదయాన్ని కొటువేసినై.

'ఇదిగో డాకరక్కా! మీ మరదలుకి బుగ్గమీద ఏదో గాయమైంది చూడు' అంటూ అప్పుడేవచ్చిన సునీతను రంగ ప్రవేశం చేయించాడు.

'ఏదీ?....అదిగో అట్లా దాచుకుంటే ఎట్లా? డాక్టరుదగ్గర అలాదాచుకోవచ్చా? చూడనీ.'

'ఛీ, పో' కసిరికొట్టింది సిగ్గులబొమ్మ.

'అదేపనికిరాదు, అమ్మో.ఎంత గాయమైంది. ఎక్కడిదమ్మా?'

'ఎక్కడిదా? ఓ పిచ్చికుక్కకరిచింది'

'పిచ్చికుక్కా? పిచ్చికుక్క జోలికెందుకువెళ్ళావు? పొగరు కాకపోతే? అరే, ఇది మనిషికాటల్లే ఉందే?'

'మనిషికాటా అక్కా? మనిషికాటుకి మందులేదంటారుగా'

'లేకేమిటి? నేనువేస్తాను మందు. అసలింతకీ గాయమెలా అయిందోచెప్పమను'

'చెప్పు, అమ్మీ డాక్టరుదగ్గర దాచకూడదు'

'ఛీ, పొండవతలికి. సిగ్గులేకపోతేసరి' సిగ్గులమొగ్గలు తొడిగిన మోముప్రసాదుని ఆనందలోకాలకు తీసుకువెళ్ళింది.

ఇంతకీవిషయం చెప్పకుండా ఏమిటా విసుర్లు? డాక్టరుదగ్గర దాచకూడదు.

'పో వదినా,నువ్వుమరీను'

'పోనా. సరేమందువేసే పోతానులే. ఏదీఆబుగ్గ యిటుతే'

'................'

ఆడబిడ్డ అర్ధమొగుడు. ఇదిఅర్ధముద్దే పూర్తిముద్దును వెతుక్కోపో. నేనుహాస్పిటలుకు వెళుతున్నాను. మళ్ళాకాటువేయించుకునేవు జాగ్రత్త.

* * *

అప్పుడేవచ్చిన పరంధామయ్య గారికి ఈ గోలఏమీ అర్థంకాలేదు. అందుకే ఆయన తరువాత ఏకాంతంలో కూతురు దగ్గర గోలపెట్టాడు.

ఏమిటమ్మా ఈ గోల. ఆ అమ్మాయి ఏమిటి అలా పెత్తనం చలాయిస్తుందేమిటి?

అవునునాన్నా. ఆడబిడ్డ. ఆడబిడ్డని ఏదోపెత్తనం చెలాయిస్తుంది. ఎంతో అమాయకత్వం నటించింది.

'మరి మీఆయన ఏమీఅనడూ?'

'సరేలే. అసలిదంతా ఆయనయిచ్చిన అలుసేగా'

'అయితే తల్లీ నేను విన్నమాట నిజమేనా? మీ ఆయన పెత్తనమంతా ఆమెకే యిచ్చేసాడుటగా?

నిజమేనాన్నా. ఏమిటో నాకిక్కడేమీ బాగుండలేదు. బోలెడంత బాధను అభినయించింది లల్లీ

'అయ్యో నా తల్లే. సరే నీవు నాతో వచ్చేయి అతనిబుర్ర తిరిగొచ్చేలా చేస్తాను'

'ఆయనేమంటారో ?'

'ఆయననేదేమిటి? నేనున్నాగా రేపే వెళ్దాం'

• • •

'నేను మా నాన్నతో రేపుమావూ[illegible] పోతున్నాను.

'ఆ....' అని నోరుతెరిచాడు ప్రసాద్.

'ఏమిటలా నోరు తెరుస్తారు నేను తెలుగే మాట్లాడుతుంట'

'అదే. అదే. కాని ఇప్పుడిప్పుడుఇన్స్టీను సిద్ధాంతమన్నా అర్థం అవుతున్నదిట కాని ఈఆడవాళ్ళు పడకగదుల్లోమాట్లాడే తెలుగు అర్థం కావటంలేదుట.'

'అలాగేంపాపం అర్థమయ్యే ఆసిద్ధాంతాన్నే చదువుకుంటూ కూర్చోండి. నేను ఎంచక్కా మా వూరెళ్ళిపోతాను.'

"నిజంగానా? అదేమిటిలల్లీ?" బిక్క మొహం వేశాడు.

"కాకపోతే? మీ అక్క మీరు కలసి అలా ఏడిపిస్తారేం?"

'అదా? ఏదోసరదాకి'

'సరదాకిపడకటింటి భాగవతంఅందరి ఎదుట పురాణం చెప్తారేం?'

'పరాయివాళ్ళు ఎవరున్నారు, లల్లీ. అక్క మన మనసులో మనసు. మన హృదయాలలోని తీయనిభావమే ఆమె చేసిన ఉపకారం...."

'ఛీఛీ. అదేమిటండీ ఆడపిల్లలాఆకన్నీళ్ళేమిటి? నేను ఎగతాళికంటేను?'

'ఎగతాళికైనా నన్నువిడిచి వెళ్ళానని అనవద్దు, లల్లీ. నాటకాలభాషలో చెప్పాలంటే నిన్నువిడిచి నేనొక్క నిమేషమైనను మనగలనా?'

నేనుమాత్రము మిమ్ములను విడిచి యుండగలనా? అయినను కొంతకాలము మనకీవిరహముతప్పదు. రాచకార్యములు కొన్నితొందరపెట్టు చున్నవి.

అదేమిటి! అది హీరోచెప్పేదెలాగు నువ్వు చెబుతావేం? చీరె కట్టుకొని!

ఓ, సారీ!

నవ్వులతో గది మార్మోగిపోయింది,

అదిసరేగాని, నేను నిజంగానే మావూరు వెళ్తున్నాను.

అదిగో, మళ్లా!

అదికాదండీ. వెళ్ళితే మాత్రమేమి? రోజూ ఇక్కడికి వస్తూనే ఉంటాగా? మనమో చిన్న నాటకమాడాలి. మానాన్న వదినంటే మండిపడుతున్నాడు. ఈపెత్తనమంతా మీరామెకు కట్టబెట్టారని ఆయన బాధ. ఆయనకు బుద్ధివచ్చేలా మనమో నాటకమాడుదాం.

పోదూ, పెద్దవాడితో ఎందుకు? పోనీ, పెత్తనం ఆయనకే ఇద్దాం. వచ్చిఇక్కడే ఉండమను. అక్కకు శ్రమన్నా తగ్గుతుంది.

అదేం కాదులెండి, మీరూరుకోండి. నేను చెప్పినట్లు చేయండి.

చేయకపోతే?

మీరు లల్లీ అని పిలుస్తున్నారని వదినతో చెప్పేస్తాను.

అమ్మో చంపేస్తుంది. సరే నీ ఇష్ట ప్రకారమే కాని,

• • •

పరంధామయ్యగారు ఇంకా వ్రీడుగానే ఉన్నారు. గ్రేటు కాంట్రడరీ! వెనుకటికో రాజుగారు తను ముట్టుకున్నదలా బంగారం కావాలని వరం కోరాడట. ముట్టుకున్న అన్నం కాస్తా బంగారమైపోయింది. మొదటికే మోసం వచ్చింది. ఆరాజుగారికే గనుక పరంధామయ్యగారి

కొచ్చిన కష్టం సంగతి చెబితే ఆయన గారు, ల,ల,లా అని పాటలు పాడుకునే వాడు. అంతటి కష్టమొచ్చి పడింది పరంధామయ్యగారికి.

అల్లుడిని దారికితెదామని అమ్మాయిని తీసుకొస్తే ఇది మొదటికే మోసం తెచ్చే టట్లు వున్నది. రోజంతా ఇంట్లో నే వుండదు. ఎక్కడికి వెళ్ళుతుందో ఏమో? అడిగితే ఎక్కడ మనస్సు కష్టపెట్టు కుంటుందో ?

తన లల్లీ బంగారుతల్లే. కాని లోకం ఇదో పాపపు కూపం. బెజవాడలోఎవరో ఎర్రటి కుర్రవాడితో తిరుగుతున్నదట! అప్పుడే పుకారు. ఇదెక్కడి పాపమో! పెత్తనం లేకపోతే పీడా పోయిరి. అమ్మాయి కాపురం గంగలో కలువదు కదా ?

అమ్మాయితో మాట్లాడదామంటే అస సలు క్షణం ఇంట్లో ఉంటేగా ? ఏమిటో గోల. తాను నిలబెట్టిన కౌన్సిలరు ఓడి పోతాడనుకున్నప్పుడు కూడ తానింతవర్రీ కాలేదు. ఇంకో పీసా మనదికాదుపొమ్మను కున్నాడు కాని అమ్మాయి విషయం చెర్మను ఎలక్షనులా కాసగడ్డు సమస్య గానే ఉంది. దానింటికి దానిని పంపివేస్తె గొడవ తీరిపోతుంది.

• • •

అమ్మా, లల్లీ. ఎక్కడికన్నా వెడు తున్నావా? నీతో కాస్త మాట్లాడాలి తల్లీ.

ఇప్పుడు మాటలేమిటి, నాన్నా, అర్జం టుగా వెళ్లాలి. ఈ అమ్మ చూడు. ఐదు నిమిషాలయి కారు తీసుకుపోయింది. ఇంకా రాలేదు, అవతల ఆయన ఎదురు చూస్తూంటారు కదా ? నీవేమో ఇంకో కారు కొనమంటే కొనవు.

ఆయనెవరమ్మా ?

అదా....ఓ....అదా నాన్నా.... ఆయ నంటే మా స్నేహితులు. నీకు తెలియదా నాన్నా. లండను! న్యూయార్కు. జపాను బొంబాయి, ఏలూరు అన్నీ తిరిగి, తిరిగి మొన్ననే వచ్చారు. నీకు ఇంట్రడ్యూసు చేద్దామనుకుంటున్నాను.

నాకు ఇంట్రడ్యూసు చేయటమేమిటి? ఏమిటమ్మా నీ ధోరణి? అసలు ఎవరా కుర్రాడు?

నాన్నా. శేఖరు బ్రహ్మాండమైన ఫ్యాకరీ పెట్టబోతున్నాడు మనము ఓపది లక్షలు పెట్టి షేర్లు తీసుకొందాము. సంవ త్సరానికో కోటి రూపాయలు సంపాదిం చవచ్చు' నువ్వు ఊ అనునాన్నా ఆ ప్రసాదుగారిని మించేలా సంపాదిస్తాను.

ఏమిటమ్మా నీ ఆవేశం? భర్తతో అలా వైరం పెట్టుకోవచ్చా?

వైరమే నాన్నా. ఆ అక్కతో కలిసి అలా ఏడిపిస్తారేం? లల్లీ అని పిలుస్తే వాళ్ళక్కయ్యకు కోపమొస్తుందని లలితా దేవీ అని పిలుస్తారు. అలాపిలుస్తే నాకు చిరాకు. అటువంటి మనిషితో ఎలా వేగటం చెప్పు?

పోనీలే, అమ్మా. అదికూడ పెద్దనేర మేనా? సర్దుకుపోవాలి.

నేనింక అక్కడకు వెళ్ళను నాన్నా.

మనం కోట్లు సంపాదించిన తర్వాత అతనే మనదగ్గరకు వస్తాడు. మా నాన్న మంచివాడు. నా మాట కాదనడు. శేఖరుతో షేర్లు తీసుకుంటానని చెప్పాను. పాడు, ఈ మున్సిపాలిటీ కంట్రాకుల్లో ఎప్పటికి పైకి వస్తాం నాన్నా? ఈ లోకంలో కష్టపడి పైకి రాలేము.

అమ్మో, నా తల్లే. దీనికెంత ఆలోచన ! అందుకే అమ్మాయినోసారి మున్సిపాల్టీ చైర్మను చేయాలి. పరంధామయ్యగారి మనస్సు పరవళ్ళు త్రొక్కింది.

సరే. ఈ పద్ధతి నాకేమీ నచ్చలేదు. హాయిగా కాపరం చేసుకోక నీ కెందుకొచ్చిన గొడవలు చెప్పు. అయినా నీ ఇష్టం. నీ మాట ఎప్పుడన్నా కాదన్నానా? మానాన్న మంచివాడు.

* * *

లల్లీ, లల్లి. ఏమిటీ మొద్దునిద్ర. లే.

అబ్బ వుండండి. ఏదో మత్తుగావుంది.

మత్తుగా వుండడమేమిటి? వంట్లో ఏమన్నా సుస్తీగా వుందా?

బాగానేవుంది కానిమీరవతలకు పొండి కాసేపు పడుకొని లేస్తాను.

బాగానే ఉందేం? అబద్దాలుకూడను. నేను చెపితే నామాట వింటేగా! అదేమంటే ఆడబిడ్డ రాచుకుతింటున్నదంటారు. సునీత నవ్వుల పువ్వులను పూయించుకుంటూ గదిలోకొచ్చింది.

'ఏమైందిఅక్కా? లల్లికివంట్లో బాగాలేదా?' ప్రసాదు కంగారుపడ్డాడు.

'ఏమో, ఆవిడనేఅడుగు. అయినా నీ కెన్నిసార్లు చెప్పాలి? అలా లల్లీ, పిల్లీ అని పిలువవద్దని.

అబ్బ, నీదోగోల. అసలు సంగతి చెప్పకుండా. అసలేమైంది మీ లలితాదేవి గారికి?

ఏమవుతుందీ ? కావాల్సిందే అయింది వదమ్మా, అలాతిరుగవదమ్మా అంటే నా మాటవింటేనా? అయినా నా మాటెవరు వింటారు? ఆడబిడ్డపాత్ర అభినయం పట్టింది డాక్టరు సునీత.

అబ్బ ఏంటక్కా నీగోల. అసలువిషయం చెప్పు.

ఏమో ఆవిడనే అడుగు.

ఏమీలేదు. పొండవ ...కి. ఆవిడకేమన్నా పనా, పాటా? సిగ్గులు కురిపించింది లలిత.

వదమ్మా కాస్త జాగ్రత్తపడవమ్మా, అనినేను మొత్తుకున్నప్పుడు లేదు కాని ఇప్పుడే వచ్చిందేమిటి సిగ్గు. చెప్పు ఏం చేశావో చెప్పు.

ఇదిగో, వదినగారూ! ఊరుకుంటే మరీ మించిపోతున్నారు. పైగా నేనేదో జేశానంటున్నారా? అక్కడికి మీతమ్ముడు బుద్ధిమంతుడైనట్లు. ఆ సూరిపోసేసిగేదో మీ తమ్ముడుగారికే రంగరించి పోయక పోయారా? ఏంచేశారో ఆయన్నే చెప్పమనండి.

అమ్మో ఎంత నంగనాచివే. చివరికంతా మాబాబునె తిన తోసివేస్తున్నావా? యూనివర్సిటీ పరీక్షల్లో ... రాత్రియేనిమిదింటికి పడుకొని మరునాడుపస్తుబెల్లువిన్న తర్వాత నిద్రలేచేవాడు. నాబాబు అట్లాంటి వాడిని తెల్లవార్లూ జాగ ...చేయించి...

ఛీ, పోవదినా. రేపు ... అన్నయ్యగారిని ఆరింటికే అన్నం ...టి జోలపాడి




నిద్రబుచ్చుతారేమో చూస్తానుగా?

అబ్బ ఏమిటి మీగోల? నిద్రపుచ్చుట మేమిటి? జాగారాలు ఏమిటి? ప్రసాదు గోలపెట్టాడు.

చెప్పనా మరదలా?

చెప్పండి నాకేమన్నా భయమా?

పిచ్చితల్లి. బాబూ. నామరదలు మన జీవితాలను ధన్యంచేసింది. ఆ తను చేసే సింది. నా నెత్తిమీద పెద్దబాధ్యతను పెట్టే సింది. ఏ కొడుక్కిమంచి కోడలిని కని యివ్వవలసిన పనినానెత్తిన పెట్టింది.

'వదినా' లలితకంఠం ఆనందంతో కృతజ్ఞతతో నిండిపోయింది.

నిజమా అక్కా.

నిజంబాబూ ఇకనీవీపిల్లను లల్లీ అని పిలుచుకున్నా నాకేమీ అభ్యంతరంలేదు.

లల్లీ సిగ్గులనిగ్గులు తగిలి కందిన గులాబీలు.

ఛీ ఏమిటదీ! అవతల వదినె.... చేతి కందిన గులాబులు నోటికందలేదు.

ఇదిగో అక్కా. మాట తప్పావంటే చూడు. చక్కటి కోడలిని కనియివ్వాలి.

ఇస్తాను బాబూ నా జీవిత తపస్సంతా ధారపోసి మరీయిస్తాను. నా జీవితానికి ఆధారానివే నీవు. నీతో వియ్యమందిన క్షణంతో నాజీవితం ముగియాలని కోరుకుంటాను.

అవేంమాటలు వదినా. అంతే మరి ఇకనైనా మా అన్నగారిని తెరనుంచి బయటకు తీసుకువస్తారా?

ఎవరక్కా.

ఎవరూలేరులే. ఆవిడమాటలకేమొచ్చె

ఇదిగో వదినా. అబద్ధాలాడకు. ఆడపిల్లలు పుడతారు.

పుట్టనీ. కావాల్సింది అదేగా?

చూశారా నేనుచెప్పలేదూ?రాణీవెడలె సభకు అంటూ వదినగారెప్పుడో రాజాగారితో విజయంచేస్తారు.

ఏయ్‌పిల్లీ ఇలాంటి నల్లిమాటలు మాట్లాడావంటేనా?

ఇంతకీఎవరక్కా ఆ అదృష్టవంతుడు ప్రసాదు ఆతురతతో వేగిపోయాడు.

నేనుచెప్పనా వదినా.

చెప్పు.

మనడాక్టరు కృష్ణతేజండీ అత్తను.

అతనా? వండరుఫుల్. డిలైటుఫుల్. ఇవ్వాళ ఆనందంతో నామనస్సుతేలిపోతున్నది పదలల్లీ కాసేపుఅట్లాఎక్కడికైనా పోదాంపద. నాతో ఈ ఆనందాన్ని పంచభూతాలతో పంచుకొంటాను.

ఇదిగోనమ్మా నువ్విట్లా మొగుడితో షికార్లుకొట్టావంటే ఇకనేను ఊరుకోను.

ఈ నాలుగురోజులు జాగ్రత్తగా ఉంచక పోతె మా అల్లుడుకూడ నీ మోసరుగా నల్లిలాగా తయారవుతాడుడాక్టరుపిల్ల గదమాయించింది.

నా మో స్తరుగా ఎందుకవుతాడు? అదిగో మి చెమ్మాడు కప్పలా ఆ నోరు చూడు.

అదేమిటిబాబూ నోరలా వెళ్ళబెట్టావు?

అదేఅక్కా! ల ల్లీఇప్పుడు పట్టమనికి కాదుగదా ఈ గుంటూరు బెజవాడలమధ్య ఎట్లా తిరుగుతుంది?

ఇంకా తిరగటమెందుకు ఇక నీ నాటకానికి ముగింపుచెప్పు మరదలా. ఈకడపు సంగతికూడ తెలిసిందంటే పరంధామయ్యగారు పిచ్చెత్తిపోతారు.

• • •

మీరెప్పుడైనా చూశారోలేదో కాలిన రేకులమీద పిల్లిని వదిలిపెడితేఅది గంతులు వేయటం అది చూడనివాళ్ళకు పరంధామయ్యగారు పడుతున్న గగ్గోలు అర్థం కాదు. రియల్లి ఆయన అచ్చం అలా గంతులు వేస్తున్నాడు. నోరుబాదుకుంటున్నాడు; నెత్తికొట్టుకుంటున్నాడు. ఈక్రిందపిధంగా స్వగతం చెప్పుకొంటున్నాడు.

బాబోయ్, కొంప కూలిపోయింది. ఒకటా, వందా, లక్షా, పదిలక్షలుఒక్కొక్క వెయ్యి లెక్కపెట్టుకుంటూ సంపాదించిన డబ్బు. ఈ శేఖర్‌గాడు గద్దలా తన్నుకుపోయాడు. భల్లూకం తేనెపట్టునుజుర్రుకున్నట్లు మొత్తంఊడ్సిని దోచుకుపోయాడు సంవత్సరానికో కోటి సంపాయించవచ్చునన్నాడు, ఎటో ఉడాయించేసాట్ట. అసలు

వాడిచ్చి తేఇదిట. ఇప్పుడు చెపుతున్నది ఈ ముదులకాతుడు. ఇదేదో తెలి వెందని మురిసిపోయి మున్సిపాలిటి చైర్మనుకూడ చేదామనుకున్నాను. మూడోనాటికి ఆ 'జాతి' వాళ్ళనోట బడి ఉండేది. ఇప్పుడిలా ఈ శేఖరుగాడివలలో పడిపోయింది.

అయ్యనారాయనో య్ డబ్బుపోతే పోయిం దిలే అనుకోవటానికి కూడలేకుండా ఇప్పుడీ న ప్ప తప్పటమెట్లా రేపు ఏ కొడుకో, ఈ ... పుడితే ... రువుకా స గంగలో కలిసిపోతుంది డబ్బు మంటిపాలైంది. ... పోయి, డబ్బూ పోయి, ఉట్టి పరంధామయ్యను మిగిలాను. ఏంచేయను దేవుడోయ్!

దానికేం చల్లగా సలహా చెప్పింది. పోయి ఆ డాక్టరుపిల్ల కాళ్ళు పటుకోవా లిట. బుదితక్కువై ఎందని లెంపలేసుకుంటే అన్నీ చక్కపరు స్తుందిట. తప్పుతుందా ఈ డాకరుపిల్ల ఎక్కడ దాపురించిందో మా ప్రాణానికి. గాడిదకాళ్లు పట్టుకోవాలి తప్పదు.

* * *

డాకరుపిల్లపెళ్ళి ఎంతో కోలాహలంగా జరిగిపోయింది. పరంధామయ్యగారు ఆశ్చ ర్యపో ... న్నాడు. ఆయనగారికేమీ అంతు పట్టటం లేదు. ఏమిటీ అల్లుడు ఏమీ ... చే ఉన్నాడు. పిల్లదాని కడుపు ... ఏమీ పట్టించుకున్నట్టుల లేదే? ... టీ మాయ!

... హాల్లో, పరంధా... య్యగా ... కులాసా ... ఒంటరిగా ... న్నాడు.

... ! శేఖర్! ఎంత ... గుండెలు

---

# గందరగోళం

**మేస్టారు: భూమి ఎలా వుం టుందిరా!**

**తుంటరి: గందరగోళంగా ఉం టుందండీ!**

—వై. ప్రసాద్.

---

తీసిన బంటువి! నా దగ్గరకు వచ్చి నన్నే పలకరిస్తావా! నీ గుడ్లు పీకించేస్తాను. శివమెత్తిపోయారు శ్రీ పరంధామయ్య గారు.

ఆ, ఆ, ఆగండి మామయ్యగారూ! మీ అమ్మాయి మా బాబు ప్రాణాలు రోజూ పీక్కుతింటూనే వున్నది. మీరు శ్రమపడనక్కరలేదు.

ఏమిటి, ప్రసాదా! ఆ. శేఖర్ వేషం వేసింది నువ్వా! ఏమిటమ్మా ఇదంతా! విగు, మీసాలు తీసి నిలబడ్డ ప్రసాదుని చూచి విస్తుపోయాము.

ఇదంతా ఏమిటా! నీ పిచ్చికి మందు. దేవతలాంటి వదినె. మా జీవితాలకు వెలుగు ఆమె. మా మనసులలో మనసు ఆమె. ఆమెను అనుమానించి అవమా నిస్తావా! డబ్బుకోసరం ఆమెను వదులు కోమని సలహా ఇస్తావా! అందువల్ల నేనే ఈ నాటకం ఆడాను.

ఆవేశంతో ఊగిపోతున్న కూతురుని చూచి పరంధామయ్యగారు కంగారు పడ్డాడు. ఈ పసిహృదయాలను తానింతగా నొప్పించాడా!

తల్లి, లల్లీ. ఈ పిచ్చినాన్నమీద నీకెంత కోపం వచ్చిందమ్మా బాగా బుద్ధి చెప్పావు తల్లి. అమ్మా. సునీతా! బీదరికంలో పుట్టి ఏదో నాలుగు డబ్బులు చేర్చుకొని జీవితము ధన్యమైనదనుకున్న మూఢుణ్ణి' అనురాగాలు, అనుబంధాలు అర్ధంచేసుకోలేని మూర్ఖుణ్ణి నిన్ను అనుమానించాను. అవమానించాను. నన్ను క్షమించవమ్మా. నాతల్లి నాకు మంచి శిక్ష విధించింది. అమ్మా లల్లీ ఎంత కష్టపడ్డావు తల్లీ!

మీ అమ్మాయి ఏమీ కష్టపడలేదులెండి. మా బాబే రోజూ ఈవిడగారి కోసరం ఎదురు చూడలేక అలసిపోయేవాడు. తీరా వచ్చి, ఒక్క క్షణం కూర్చోని పోతేగా! ఎప్పుడూ ఏదో గుసగుసలు,

చాల్లేండి వదినగారూ! కబుర్లు ఇక నేనూ చూస్తాగా మా అన్నయ్యతో గుసగుసలే మాట్లాడతారో, తాడు స్పీకర్లు పెట్టుకొనే మాట్లాడుతారో, లౌడుస్పీకర్లు పెట్టుకొనే మాట్లాడుతారో!

4 అట్లాగే చూద్దువులే, పిల్లీ!

ఆ. ఇంకా ఆ అర్ధముద్దు లెందుకు! అదుగో పాపం, మీ డాక్టరుగారు పూర్తి ముద్దులకోసం ఎదురు చూస్తున్నారు. అటుపో. సిగ్గుల పెళ్ళికూతురుహృదయం మధువును త్రాగి మత్తెక్కిన తుమ్మెదలా తేలిపోయింది.

నువ్వీటుపోతావా, పూర్తి ముద్దుల కోసరం దొంగ పిల్లి. ఆ! ఆ. ఇదిగో మామయ్యగారూ, తాళాలు మీ మనుమడి ఆస్తి ఎలా కాపాడుతారో ఏమో! ఆ పిల్లికి అందనిచ్చారా, అత్తరు కంపెనీలో షేర్లు కొనేస్తుంది, జాగ్రత్త

నన్నింకా పరీక్షిస్తున్నావా అమ్మా. నా కెందుకమ్మా ఈ బాదరబందీ! మన వాడిని వాడి పెళ్ళాన్ని బుజాన వేసుకొని తిరుగుతాను. నీ దగ్గరే ఉండనీ అమ్మా!

అమ్మో! నాకు తీరికెక్కడిది! మీ కూతురు పిల్లి ఒకటి చేస్తుందా నా నెత్తినో పెద బాధ్యత పెట్టిందిగా! ఆ సన్నాహంలో ఉండాలి.

ఆ వంక పెట్టుకొని మా అన్నయ్య ప్రాణాలు కొరికేశేవు తల్లీ! అసలే[illegible] కుడు. నీతో జాగారాలు చేయలేదు, కాస్త ఆరింటికే అన్నం పెట్టి నిద్రబుచ్చు తల్లి,

థాంక్సు.

ఇదిగో అమ్మాయి. నీ విలాంటి సలహాలుచెప్పకు. అసలే డాక్టరుపిల్ల.పాటించినా పాటిస్తుంది. డాక్టరు కృష్ణ కంగారు పడ్డాడు.